



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 8 జనవరి 2026 పేజీలు 12





## ప్రజా గొంతుకగా సూర్య నేటి దినపత్రిక

- సమాజానికి దిశానిర్దేశం: తోటకూర వజ్రేష్ యాదవ్
- ఎంసీపల్లి మున్సిపల్ కార్యాలయంలో సూర్య నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

శామిర్ పేట, మేజర్ న్యూస్(జనవరి 07): ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చి, సామాన్యుడి గొంతుకగా నిలుస్తున్న సూర్య పత్రిక సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని వక్తలు ప్రశంసించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో, సామాజిక న్యాయం సాధనలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మూడుచింతలపల్లి

మిగతా 2లో

# రిజర్వేషన్లపై 'ఉత్కంఠ'



- మున్సిపాలిటీల్లో కానరాని స్పష్టత
- ఆశావహుల ఎదురుచూపులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 7) : మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న క్రమంలో రిజర్వేషన్ల మార్పు విషయంలో నెలకొన్న సందిగ్ధం వీడడం లేదు. ఫలితంగా వార్డులో పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు ఇదివరకు ఉన్న రిజర్వేషన్లు మారితే ప్రత్యామ్నాయంగా ఎవరిని పోటీలో నిలపాలి? ఈ మార్పును తట్టుకుని విజయం ఎలా సాధించాలి? అన్న అంశంపై తర్జనభర్జన పడుతున్నారు. ఈనెల 1న మున్సిపల్ కార్యాలయాల్లో ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేశారు. ఇప్పటికే అభ్యంతరాలను అధికారులు ఆహ్వానించారు. ఆయా వార్డుల నుంచి జాబితాలో దొర్లిన తప్పులపై ఆశావహులు, ప్రజలు అభ్యంతరాలు అందించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముసాయిదా ఓటరు

మిగతా 2లో






## రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమే...!

- ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి
- జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా

2లో

## ఏసిబి వలలో నందిగామ ఎంపిడిఓ, ఎంపిఓ, ఈదులపల్లి కార్యదర్శి



2లో

## శ్రీ భావిగి భావిగి భద్రేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధి కోసం మరింత ముందుకు సాగుదాం



2లో



ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

2లో

# రిజర్వేషన్లపై ఉత్కంఠ..!

మొదటిపేజీ తరువాయి...

జాబితాపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 10న ఓటరు జాబితా ఫైనల్ చేసిన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియ మొదలవుతుందన్న ప్రచారం జరుగుతోంది. తమకు రిజర్వేసన్లు కలిసి వస్తాయా లేదా అని ఆశవహుల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్, చైర్మన్, వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్లలో ఇంకా స్పష్టత రాలేదు. రిజర్వేషన్ల కేటాయి ంపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాకపోవడంతో ఎలా ఉంటాయో అన్న ఆందోలన ఆశావహుల్లో నెలకొంది.

**ఏడు మున్సిపాలిటీలు.. 1,75,313 మంది ఓటర్లు..**

జిల్లాలో మూడు కార్పొరేషన్లు, 15 మున్సిపాలి టీలు ఉండగా, ప్రభుత్వం ఇటీవల మూడు కార్పొరేషన్లు సహా ఎనిమిది మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసింది. ప్రస్తుతం జిల్లాలో మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల, షాద్‌నగర్, ఆమనగల్లు, కొత్తూరు, ఇబ్రహీంప ట్నం మున్సిపాలిటీలు ఉన్నాయి. ఏడు మున్సిపాలిటీల పరిధిలో 126 వార్డులు ఉండగా, 236 పోలింగ్ కేంద్రాలను ప్రకటించింది. 87,197 మంది పురుషులు, 88,113 మంది మహిళలు, ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారు. కాలనీల వారీగా కాకుండా ఇంటి నెంబర్ల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం వల్ల చనిపోయిన ఓటర్ల పేర్లు కనిపించాయి. ఒక వార్డు పక్కనే ఉన్న రెండు కుటుంబాల ఓట్లువ్రేరు వార్డుల్లో కనిపించడం చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాందు ఫోటోలు, పేర్లలో అనేక తప్పులు దొర్లాయి.

**జిల్లాలోని మున్సిపాలిటీలు, వార్డులు ఓటర్లు ఇలా..**

| మున్సిపాలిటీలు | వార్డులు | పీఎస్‌లు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఆమనగల్లు | 15 | 30 | 8,475 | 8,509 | 0 | 16,984 |
| చేవెళ్ల | 18 | 36 | 12579 | 12791 | 01 | 25,371 |
| ఇబ్రహీంపట్నం | 24 | 50 | 12741 | 13252 | 0 | 25,993 |
| మొయినాబాద్ | 26 | 31 | 16172 | 15988 | 01 | 32,161 |
| షాద్‌నగర్ | 28 | 59 | 26679 | 26723 | 01 | 53,403 |
| శంకర్‌పల్లి | 15 | 30 | 10551 | 10850 | 0 | 21,401 |
| మొత్తం | 126 | 236 | 87,197 | 88,113 | 03 | 1,75,313 |

**ఎక్కడి నుంచి పోటీ చేయాలి..?**

వార్డుల్లో ఓటరు జాబితా ఫైనల్ అయిన తర్వాత ఆయా వార్డుల్లో కులాల వారీగా ఉన్న ఓటర్ల సంఖ్యను పరిగణంలోకి తీసుకుని రిజర్వేషన్లు మారితే మళ్లీ ఎక్కడి నుంచి పోటీ చేయాలన్న మీమాంసలో ఉన్నారు. ఇదివరకు ఉన్న రిజర్వేషన్లు మారితే సిట్టింగ్‌లు కొందరు మళ్లీ పోటీ చేసే అవకాశం లేకుండా పోయే పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో తమ వార్డులను వదిలి వేరే వార్డులకు వెళ్లాలా? లేక భార్య, తల్లిని ఎన్నికల బరిలో నిలపాలా? అన్న ఆలోచనలో పడ్డారు. గతంలో రిజర్వేషన్‌లు అనుకూలించక అవకాశాలు కోల్పోయిన ఆశావహులు ఈ సారి రిజర్వేషన్లు మారితే తమకు కలిసి వస్తుందన్న ఆశల్లో ఉన్నారు. ఒక వేళ రిజర్వేషన్లు వచ్చినా.. రాకున్నా పోటికి సిద్ధంగా ఉన్న అబ్యర్థులు మాత్రం తాము పోటీకి సిద్ధమైన వార్డుల్లో ఉన్న ఓటర్లను కలుస్తూ తమ ప్రచార సన్నాహాలకు పావులు కదుపుతున్నారు.

**కీలకంగా చైర్మన్ స్థానం..**

మున్సిపల్ ఎన్నికలో చైర్మన్ స్థానం రిజర్వేషన్ ఎంపిక కీలకంగా మారనుంది. ఈ పీఠం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీల్లోని ప్రధాన నాయకులు ఎప్పటి నుంచో ఆరాట పడుతున్నారు. ఈ కుర్చీపై కన్నేసిన ఆయా సమాజిక వర్గాల నేతలు ఎమ్మెల్యేల మద్దతు వల్ల రిజర్వేషన్ తమకు అనుకూలంగా వస్తుందని ధీమాగా ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమే...!

**మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 07)**: రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని కారణం అని జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోమిన్‌పేట్‌లో రోడ్డు భద్రత పై మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు



సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, వన్-వే నియమాలు, ఓవర్‌టేకింగ్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు."రోడ్డు పై ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం" అని తెలిపారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, మోమిన్‌పేట్ ఎస్.ఐ అరవింద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ భావిగి భావిగి భద్రేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధి కోసం మరింత ముందుకు సాగుదాం

**తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 07)**: తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచి ఉన్న శ్రీ భావిగిభద్రేశ్వ ర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం అన్నీ రకాలుగా ముందుకు సాగుతున్నట్లు,ఈ టెంపుల్ ను మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం సమిష్టిగా ముందుకు సాగుదాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దేవాలయంకు ఎంతో మంచి పేరు ఉన్నదని అదే స్థాయిలో అభివృద్ధిని చేసుకుందాం అని ఆయన అన్నారు.దేవాలయం ఆవరణలో కొత్తగా నిర్మించిన షాపింగ్ కంప్లెక్స్ ను బుధవారం నాడు టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్ తోపాటు పాలకవర్గంతో కలిసి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేవాలయంకు ఎంతో ప్రతిష్టత కలిగి ఉంది అన్నారు.ప్రస్తుతం 17 షాపులు పూర్తి కావడం జరిగింది అని, మిగితా షాప్ లు కూడా త్వరలో పూర్తి కానున్నట్లు చెప్పారు.మొత్తం 64 షాప్ లు కొత్తగా నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్న




అందరి మేలు కోసం చకచక్యంగా పూర్తి చేయడం జరిగింది అన్నారు. ముందుగా అందరి వినతి మేరకు అన్నదానసత్రం నిర్మించడం జరిగింది అని అన్నారు.కొత్తగా నిర్మిస్తున్న షాప్ లను బ్రేక్ వేయడానికి కొందరు గిట్టని వారు హైకోర్టుకు కూడా వెళ్లారు అని ఎమ్మెల్యే మండిపడ్డారు.గత పాలకులు పలువురు ఇక్కడి టెంపుల్ కు వచ్చి కొబ్బరి కాయలు కొట్టి టెంపుల్ రూపురేఖలు మారుస్తాం అని చెప్పి,మళ్ళీ కన్నెత్తి చూడలేరు అని విమర్శలు చేశారు.తాను గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మాటలతో కాకుండా నిర్మాణాలు చేపట్టి చేష్టల్లో చూపించాను అని బుయ్యని పేర్కొన్నారు.ఈ టెంపుల్ కు సంబందించిన సరస్వతి శిశుమందిర్ పాఠశాల స్థలంలో వేద పాఠశాల ఏర్పాటు చేయాలి సమాజం వారు అడుగుతున్నారు అని, దానికి కూడా శ్రీకారం చుట్టానున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ తరపున ఆరు గ్యారంటీ లు ఇవ్వడం జరిగింది అని,ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగకుండా తాను ఏడవ గ్యారంటీ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఎంతో కష్టపడి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్ ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమం లో చెర్మన్ పటేల్ కిరణ్,టెంపుల్ ఈఓ శేఖర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రవి గౌడ్,అబ్దుల్ రాహుఫ్, బాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి,నర్సిములు,సమాజం పెద్దలు ఆర్.బస్వరాజ్,లింగం,శివకుమార్, విజయ్ తోపాటు పాలకవర్గం సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని పటేల్ కిరణ్ తదితరులు ఘనంగా సన్మానం చేశారు.

## ప్రజా గొంతుకగా సూర్య నేటి దినపత్రిక

మొదటిపేజీ తరువాయి...

మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సూర్య నేటి దిన పత్రిక నూతన 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్య లపై నిరంతరం పోరాడే పత్రికలే సమాజానికి మార్గదర్శకులని అన్నారు. నిజాయితీతో, నిబద్ధతతో వార్తలను ప్రజల ముందుకు తీసుకెళ్లే సూర్య పత్రిక మరింత విశ్వసనీయతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సూర్య ప్రతినిధి పన్నాల బాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, సూర్య శామీర్‌పేట ఉమ్మడి మండల విలేకరి తాటికొండ రవి గౌడ్, కీసర ఉమ్మడి మండల విలేకరి కర్రె గణేష్, మేడ్చల్ ఉమ్మడి మండల విలేకరి తలారి శివ, పొన్నల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, బండి జగన్నాథం, గుర్రం బస్వా రెడ్డి, రామిడి శశిధర్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, హాజరైనవారు సూర్య పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పత్రిక మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఏసిబి వలలో నందిగామ ఎంపిడిఓ, ఎంపిఓ, ఈదులపల్లి కార్యదర్శి

- ఓ భవన నిర్మాణానికి సంబంధించి లక్ష రూపాయలు తీసుకుంటు ఏసిపికి చిక్కిన ధికారులు
- రాత్రి పొద్దుపోయే వరకు విచారణ జరుగుతున్నందున పూర్తి వివరాలు తెలియాల్సి వుంది

**నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 07)**: నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సుమతి, మండల పంచాయతి అధికారి తేజ్‌సింగ్‌తో పాటు ఈదులపల్లి గ్రామ కార్యదర్శి చెన్నయ్యలు ఓ భవన నిర్మాణానికి సంబంధించి లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ బుధవారం అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డట్లు తెలిసింది. రాత్రి పొద్దుపోయే వరకు అవినీతి నిరోధకశాఖ అధికారుల విచారణ కొనసాగుతున్నందున పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. కాగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, పంచాయతి అధికారి, గ్రామ కార్యదర్శిలు ఏసిబి వలలో చిక్కినట్లు వార్త మండలంలో ప్రకంపనలు రేపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలుచేయాల్సిన మండల అధికారులు అవినీతికి పాల్పడడం స్థానికులను విస్తుగొలుపుతున్నది. ఏది ఏమైనా అవినీతి నిరోధకశాఖ అధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తే గాని అసలు విషయం వెలుగులోకి వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఇంటిగ్రేటేడ్ పాఠశాల నిర్మాణపు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, మేజర్‌న్యూస్ (జనవరి 07)**: మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుదూ



రాష్ట్రంలోనే మొట్ట మొదటగా షాద్‌నగర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంజూరు చేశారని, నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో ఆ పాఠశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయడం జరిగిందని, అప్పటి నుంచి పాఠశాల నిర్మాణపు పనులు వేగవంతంగా సాగుతున్నాయని వివరించారు. కొందుర్గు మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను చూడకుండానే, శాసనమండలి సాక్షిగా కొందరు అబద్దాలు చెప్పడం హస్యాస్పదమన్నారు. ఇకనుంచైనా ప్రతిపక్షాలు అన్ని విషయాలను తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతమైన కొందుర్గు మండలంలో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతుందని, త్వరలోనే పాఠశాల నిర్మాణం పనులు పూర్తి అవుతాయని అన్నారు. పాఠశాల ఏర్పాటు చేసే మ్యాపును ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏ కృష్ణారెడ్డి, నాయకులు సి దామెదర్‌రెడ్డి, కె రాములు గౌడ్, కెకె కృష్ణ, జి నరేందర్ గౌడ్, ఎం వేణుగోపాల్ గౌడ్, మాణిక్యం, లింగారెడ్డి అశోక్, దాస్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, జి రాజు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో అందుబాటులో యూరియా...

▶▶ పట్టా పాస్ బుక్‌పై రెండు బస్తాలు యూరియ పంపిణి ▶▶ ఏకలవ్య పౌండేషన్ సీఈఓ మేహన్‌రెడ్డి





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 07): పెద్దేముల్ మండల కేంద్రంలో ఏక లవ్య పౌండేషన్ అధ్వర్యంలో కొనసాగుతున్న అంబురామేశ్వర ఫార్మర్ ప్రోడ్యూసర్ కంపని (ఎఫ్‌టీసీ)లో యూరియ ఎరువులు సిద్దంగా ఉన్నాయని ఏక లవ్య పౌండేషన్ సీఈఓ మేహన్‌రెడ్డి బుదవారం తెలియచేశాడు. గురువారం మండల వ్యవసాయ అధికారి ప్రవీన్ ప్రీతమ్ సమక్ష్యంలో రైతులకు ఎరువులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు.కావలసి రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకోచ్చి ఎరువులు తీసుకెళ్లాలన్నారు. ప్రస్తుతం ఏక లవ్య పౌండేషన్‌లో 450 బస్తాల యూరియ సిద్దంగా ఉందన్నారు. ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియ చోప్పున అందచేయడం జరుగుతుందన్నారు. ఓ బస్తా ధర రూ.300లు ఉందని తెలియచేశారు. అంతేగాకుండా యురియతో పాటు పోటాష్ కూడ అందుబాటుల్లో ఉంచడం జరుగుతుందన్నారు. ఏది ఏ మై ప్రభుత్వం నిర్ణయం ప్రకారం రైతులకు ఎరువులు అందచేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రతి రైతు సహకారం తప్పకుండా ఉండాలన్నారు.

# పెద్దేముల్‌కు డ్వాక్ర భవనం మంజురు చేయాలి

## - సర్పంచ్ దాసరి చిన్న నర్సిములు
## - 225 మంది డ్వాక్ర మహిళలకు చీరలు పంపిణి





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 07): పెద్దేముల్ మండల కేంద్రంలో మహిళలకు డ్వాక్ర భవనం మంజురు చేయాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ దాసరి చిన్న నర్సిములు ప్రభుత్వాన్ని కోరాడు.బుదవారం మండల కేంద్రంలోని మండల మహిళ భవనంలో డ్వాక్ర మహిళలకు ఐకేపీ అద్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ నర్సిములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠ వేయడంతో పాటు కనీస వసతులు కూడ కల్పించాలని కోరాడు. పెద్దేముల్ మండల కేంద్రంలో గతంలో నిర్మించిన మహిళ మండలి భవనం శితిలావస్థకు చేరడంతో డ్వాక్ర మహిళలు సమావేశాలు, కార్యక్రమాలు ఇతర ప్రాంతాలల్లో నిర్వహించడంతో ఇబ్బందులు పడుతున్నందున అదే స్థానంలో నూతన డ్వాక్ర భవనంను ప్రభుత్వం మంజురు చేయాలని కోరాడు. భవనం కోసం తీర్మాణం కూడ గ్రామ పంచాయతి నుండి అందచేయడం జరిగిందని సర్పంచ్ నర్సిములు తెలియచేశాడు. ఇందిరమ్మ చీరలు డ్వాక్ర మహిళలకే కాకుండా ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు అందచేయాలని కోరాడు. ప్రస్తుతం 225 మంది మహిళలకు చీరలు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి లాలప్ప, మాజీ సర్పంచ్ కిషన్‌రావు. సీసీలు లక్ష్మన్, వార్డు సభ్యులు మల్లప్ప, లక్ష్మన్, గ్రామస్థులు సత్తార్ ఖాన్‌సాబ్, ఇబ్రాహీం ,రాంచెంద్రి ఎల్లప్ప, అంజిలప్ప, వెంకటప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

### కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లోకి కార్యకర్తలు : డాక్టర్ మెతుకు ఆనంద్



కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 07)ః ఎన్నికలలో చెప్పిన వాగ్దానాలు అమలుపరచకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్పై విమర్శల వెల్లువ ప్రజల నుండి రావడం చూస్తున్నానని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. పలు గ్రామాలలో పర్యటించగా గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనే బాగుంది కాంగ్రెస్ పాలన బాగు లేదని నేరుగా ప్రజల నుండి వినడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పైబడి అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలుపరచకపోవడం పై మండిపడ్డారు. గ్రామాలలో పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేక కాంగ్రెస్ పార్టీని వేడి డిఆర్ఎస్ లోకి చేరడం జరుగుతుందని అన్నారు. కోట్ పల్లి మండలం నాగుసన్ పల్లి గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి, కమాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, అంజయ్య, రామయ్య, సంగయ్య, పాండు, బుచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, బాలయ్య, భీమయ్య, రాములు , కిష్టయ్య, హనుమంతు, నర్సయ్య లతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన వికారాబాద్ జిల్లా బీఆరెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా గోపాల్ నాయక్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సభావాత్ గోపాల్ నాయక్ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాములు నాయక్ చేతుల మీదగా వికారాబాద్ జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం సంఘం అధ్యక్షులుగా గోపాల్ నాయక్ నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపిస్తూ ఉపసర్పంచ్ ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధికి జిల్లాలో కీలకపాత్ర పోషిస్తానని అంటూ నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా నియమించిన రాములు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 7): అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో కొత్తూర్ చంద్రప్పకు రూ.1లక్ష, నరేందర్‌రెడ్డికి రూ.35వేలు, కానుకుర్తి లక్ష్మయ్యకు రూ.40వేలు, అబ్దుల్ రహెమాన్‌కు రూ.47వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. పేదలను ఆపదలో ఆదుకోవడం సీఎం రేవంత్‌రెడ్డి మంచి మనసుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జె.నరేందర్, పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలి

▶▶ దర్గా విషయంలో అధికారుల అలసత్వం తగదు

▶▶ ఎంఐఎం జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 7): కొడంగల్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన మహెబూబ్‌సుభానీ దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలని ఎంఐఎం పార్టీ వికారాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దర్గాను తొలగించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు చేపట్టకపోవడం సరైంది కాదన్నారు. దర్గా విషయంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సమయంలో దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినా...సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. సీఎం హామీతో ధర్నాలు, ఆందోళనలను విరమించుకున్నా..ఇప్పటి వరకు దర్గా ఏర్పాటు గురించి అధికారులు స్పందించకపోవడంలో ఆంతార్యం ఏంటో తెలియడం లేదన్నారు. ఇప్పటికైనా దర్గా ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో యథాస్థానంలో దర్గా ఏర్పాటు గురించి ధర్నా, ఆందోళనలకు వెనుకాడేది లేదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా ఏంటో చూపిస్తాం అన్నారు.

## గాజీపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి కుప్పకు నిప్పు ...

- రెండు ట్రాక్టర్‌ల గడ్డి అగ్నికి ఆహుతి - ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వినతి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 07): గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి కుప్పకు నిప్పంటించిన సంఘటన బుదవారం పెద్దేముల్ మండలంలో చోటుచే సుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామానికి చె ందిన రైతు దేశాయి గుండప్ప తన వద్ద ఉన్న పశువుల కోసం రెండు ట్రాక్టర్‌ల గడ్డిని ఖరీదు చేసుకోని ఇంటి వద్ద దొడ్డిలో భధ్రపరుచుకున్నాడు.మంగళవారం అర్ధ రాత్రి తరువాత గడ్డి కుప్పకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించడంతో రెండు ట్రాక్టర్‌ల గడ్డి పూర్తిగ కాలిపోయింది. దీంతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది. అంతేగాకుండా మూగ పశువులకు మేత కరువైందని రైతు గుండప్ప వాపోతున్నాడు. సంబందిత అధికారులు స్పందించి, విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు గుండప్ప ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.చలి కాలంలోనే గడ్డి కుప్పలకు భద్రంలేక పోతే ఎండ కాలంలో పరిస్థితి ఏలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## గ్రామంలో ప్రజా సమస్యలను తీర్చడమే ప్రథమ లక్ష్యం : గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః గత రెండేళ్ల నుంచి సర్పంచుల పాలన లేక ప్రత్యేక పాలన అధికారులకు బాధ్యతలు అప్పగించిన గ్రామాలలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు,మురుగు కాలువలు తదితర కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోయారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిస్తే ఆ బాధ్యతలను మా పైవేసుకొని సక్రమంగా నిర్వహిస్తామని సర్పంచ్ నాగరాజు యాదవ్ ఇచ్చిన మాట మేరకు గ్రామాలలో వార్డుల పరంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తు త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం గత పదేళ్ల నుంచి బోరు మోటర్లు ఇరుక్కొని వృధాగా ఉన్న బోర్లను బుధవారం తీయించి వాటిని రిపేర్ చేసి త్రాగునీటి సమస్య తీర్చి, అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టి గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యంగా పెట్టుకుంటామని సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా గ్రామాలలో బాధ్యతాయుతంగా పనులు నెరవేరుస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప,వార్డు మెంబర్ చందు,కుమార్,నర్సింలు,వడ్డే కృష్ణయ్య,గ్రామ యువకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్ షాప్ ఓనర్లతో అవగాహన సమావేశం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07): బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ షాప్ యజమానులతో బాలాపూర్ పోలీసులు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ సుధాకర్ పాల్గొని, పాన్ షాప్ నిర్వహణలో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలపై స్పష్టమైన సూచనలు చేశారు. పాన్ షాప్ యజమానులు సమయపాలన తప్పనిసరిగా పాటించి, నిర్ణీత సమయంలోనే షాపులను మూసివేయాలని, పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్హెచ్ఓ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. అలాగే షాపుల్లో నిషేధిత మత్తు పదార్థాలు, హుక్కాకు సంబంధించిన వస్తువులు అమ్మకూడదని కఠినంగా తెలిపారు.చట్టాన్ని అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా, వ్యాపారాన్ని చట్టబద్ధంగా నిర్వహించాలని పాన్ షాప్ యజమానులకు సూచించారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములై, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఇన్స్పెక్టర్ సుధాకర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మున్సిపల్ పోరులో బీజేపీ సత్తా చాటాలి : జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్‌గౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 7) ః రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీచేసి సత్తా చాటుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వీరయ్య గార్డెన్‌లో బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలపై కేసులు పెడితే కొట్లాడే దమ్ము, ధైర్యం బీజేపీకి ఉందన్నారు. భవిష్యత్‌తరాలకు మంచి అభివృద్ధి అందించాలంటే బీజేపీ నాయకులు అన్ని స్థానాల్లో పోటీచేసి సత్తాచాటాలని సూచించారు. మున్సిపాలిటీ స్థానాల్లో ఎవరికి ఎక్కడ టికెట్లు ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాట్లాడుతూ....చేవెళ్ల నియోజకవర్గంలో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ బలంగా ఉందని, అన్ని మున్సిపాలిటీ స్థానాల్లో బీజేపీ కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మున్సిపాలిటీ స్థాయిలో బీజేపీకి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రధాని నరేంద్రమోడీ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు బీజేపీపై మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్, సామ మాణిక్యరెడ్డి, ఆంజనేయులుగౌడ్, జి.వెంకట్‌రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, జయశంకర్‌గౌడ్, పల్గుట్ట బాలయ్య, వెంకట్‌రాంరెడ్డి, సామకృష్ణారెడ్డి, మల్లేష్, ఇంద్రసేనారెడ్డి, బాల్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, పత్తి సత్యనారాయణ, వెంకటేష్, కృష్ణమోహన్, శ్రీనివాస్, రాఘువేందర్‌రెడ్డి, జయసింహరెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- పిఏసిఎస్ తాజా మాజీ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 07) : సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ తాజా మాజీ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి సహకారంతో మంజూరైన 19 చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఆస్పత్రుల పాలైన వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి లాలగారి శ్రీకాంత్, ఆరుట్ల గ్రామ వార్డు సభ్యులు అనంగల్ల జగన్నాదం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయనిజం ద్వారా ప్రతి సభ్యునికి నాయకత్వ లక్షణాలు

**- జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి జిల్లా గవర్నర్ - కందుకూరు క్లబ్ పూర్వ అధ్యక్షుడు జైత్వారం సర్పంచ్ బి కొండల్ రెడ్డికి ఘన సన్మానం**





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 07 ) : లయన్స్ క్లబ్ లో చేరిన ప్రతి సభ్యుడికి నాయకత్వ లక్షణాలు అలవాటుతాయని లయన్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్ పూర్వ అధ్యక్షుడు బైరు కొండల్ రెడ్డి ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో జైత్వారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కందుకూరు క్లబ్ అధ్యక్షుడు సురసాని విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో జైత్వారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మా క్లబ్ పూర్వ అధ్యక్షుడు, విద్యా ప్రదాత, లయన్ కొండల్ రెడ్డి గ్రామ సర్పంచ్ గా ఎన్నికవ్వడం తమకు గర్వకారణమని, లయనిజం ప్రతి సభ్యునికి నాయకత్వ లక్షణాలు అలవర్చడంలో ముందుంటుందని, అట్లాంటి మా పూర్వ అధ్యక్షుడు మరిన్ని నాయకత్వ లక్షణాలతో జైత్వారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమవుతున్న సభ్యులకు రాజకీయాల ద్వారా మరిన్ని సేవలు అందిస్తారనే నమ్మకం తమకు ఉందని చెప్పుతూ, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలోని శానిటేషన్ వర్కర్స్ కు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, క్లబ్ సెక్రటరీ తీగల జగదీశ్వర్ రెడ్డి, కోశాధికారి కే. వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ పిల్లలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేత

అంతకుముందు కందుకూరు ఎక్స్ రోడ్ నందు గల అంగన్వాడి పాఠశాలలో లయన్స్ ఇంటర్నేషనల్ ఆకలి నిర్మూలన వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీలోని పిల్లలకు లయన్స్ క్లబ్ కందుకూరు తరపున న్యూట్రిషన్ కిట్స్ అందజేయడం జరిగిందని సందర్భంగా తెలిపారు.

## పి ఆర్ టి యు నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 07): పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు బుధవారం జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘువేందర్, మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, మండల గౌరవాధ్యక్షులు బుచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు సల్మాన్ లు పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటలో టిఆర్టియు ముందు ఉంటుందని, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినీలకు మినిమం టైం స్కేలు ,010 ద్వారా జీతం ఇతర సమస్యలను పీఆర్టీయు సంఘం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ద్వారా పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏ లు , పి ఆర్ సి , ఇతరపెండింగ్ బిల్లులు హెల్త్ కార్డ్స్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో పద్మ, భార్గవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయమైనపరిహారం అందించి రోడ్డు సర్వే చేపట్టాలి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 07) రైతుల డిమాండ్ ప్రకారం ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే చేపట్టాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండాలో నిర్వహిస్తున్న రోడ్డు సర్వే ను రైతులు అడ్డుకున్నారు. బాధిత రైతులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ రోడ్డుపై రైతులకు అర్థమయ్యే రీతిలో అధికారులు వివరించి సర్వే చేపట్టాలని సూచించారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 70 80 లక్షలు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు పంటలు పండే భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద గిరిజన రైతులు తమ జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళన చెంది సర్వేను అడ్డుకుంటున్నారని రైతుల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులడిమాండ్ల పై సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి వారు ఆశించిన రీతిలో న్యాయమైన పరిహారం అందించి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ విషయంపై తాను జిల్లా కలెక్టర్ ను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పరిస్థితిని వివరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ ఫయామ్ ఖాద్రి, షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ కు రైతుల సమస్యలు వివరించారు.కార్యక్రమంలో బాధిత రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మండల విద్యాధికారి నరసింహా**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 07): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం ద్వారా 15 సంవత్సరాలు నిండిన వయోజనులను ఉల్లాస్ పథకం ద్వారా అక్షరాస్యలను చేయడమే లక్ష్యమని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, మండల విద్యాధికారి పాల్గొన్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల నుండి ఒక్కొక్క ఉపాధ్యాయుడు, వీ ఏ ఓ లను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ ఉల్లాస్ పథకానికి సంబంధించిన వివరాలను తెలపడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో 250 సెంటర్లు ఉన్నాయని ప్రతి సెంటర్కు ఒక వీధి ఉంటుందని ప్రస్తుతం మండలంలో 91 సెంటర్లు నడుస్తున్నాయని మిగతా సెంటర్లలో త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ప్రతి వాలంటరీ సమర్థవంతంగా పనిచేసేందుకు కృషి చేసే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదాం



- ముున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం
- పార్టీ లొ పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుంది
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 07)ః తాండూరు లొ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదాం అని, మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురా వేద్దాం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు తాండూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థగత ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది జరిగింది జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారసింగ్ అధ్యక్ష తన సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది అని అన్నారు సర్పంచ్ ఎన్నికల తహారలో మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదాం అని అన్నారు జిల్లా స్థాయి పదవుల కోసం అర్హులైన వారు దరఖాస్తు లు చేసుకోవాలి అన్నారు పార్టీ కోసం పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు గట్టి వ్యక్తులను మున్సిపల్ ఎన్నికల బరిలో దింపుదాం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు జిల్లా అధ్యక్షులు దారసింగ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధికంగా గెలుపొందారు అని అన్నారు మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తా చాటుదాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వినోద్ రెడ్డి, రాంశెట్టి నరేందర్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చెర్మన్ కాల్వ సుజాత, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నేతలు రవి గౌడ్, నర్సిములు, అభిబ్ లాల, లొంకా నర్సిములు, మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలి

★ చెల్లింపుల్లో ఆలస్యం సహించబోం
★ సివిల్ సప్లైస్ కమిషనర్ స్పష్టం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 07)ః రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలనే లక్ష్యంతో సివిల్ సప్లైస్ కమిషనర్ బుధవారం రోజు అన్ని జిల్లాల సివిల్ సప్లైస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాల స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులకు చెల్లింపుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, ధాన్యం విక్రయించిన వెంటనే సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, తూకం, నమోదు, రవాణా తదితర ప్రక్రియలు సజావుగా సాగేలా చూడాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా జిల్లా స్థాయిలో నిరంతర సమీక్ష జరపాలని కమిషనర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తరఫున అదనపు జిల్లా కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, డీసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్స్ హైస్కూల్ విద్యార్థులకు పరసరాల పరిశుభ్రతపై అవగాహన





మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 07)ః గ్రీన్ ఫీల్డ్స్ హైస్కూల్,పిఅండ్ కాలనీ ఆధ్వర్యంలో సమాజంలో శుభ్రత, పరిశుభ్రతను పెంపొందించే కార్యక్రమం లో భాగంగా బుధవారం క్లీన్-అప్ డ్రైవ్ నిర్వహించింది. ఈ సందర్భంగా పరిశుభ్రమైన పరిసరాలను కాపాడుకోవడంపై విద్యార్థులకు, స్థానిక కాలనీ వాసులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా విద్యార్థులు ఉత్సా వాంగా డ్రైవ్లో పాల్గొని, చుట్టుపక్కల ప్రాంతాల నుండి చెత్తను సేకరించారు. పరిశుభ్రమైన వాతావరణానికి దోహదపడటమే కాకుండా సామాజిక సంక్షేమం పట్ల విద్యార్థులలో బాధ్యతాయుత భావాన్ని పెంపొందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ విజయ పిఎల్ఎన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతిభలు అన్నారు. గ్రీన్ ఫీల్డ్స్ హైస్కూల్ దార్శనికత విద్యార్థులను విస్తృత సమాజానికి దోహదపడే కరుణ. సమతుల్య వ్యక్తులుగా అభివృద్ధి చేయడం. క్లీన్-అప్ డ్రైవ్. రేపటికి నాయకత్వం వహించడానికి ఈ రోజు నేర్చుకోండి (అనుభవపూర్వకమైన అభ్యాసం) అనే నినాదంతో సమలేఖనం చేయబడింది. సమగ్రత, నిజాయితీ, సమగ్రమైన విధానంతో విశ్వాస ప్రాముఖ్యతను తెలుపుతోందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని సన్మానించిన సర్పంచ్ రాజు నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 07)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఎర్ర గోవింద్ తండా గ్రామపంచాయితీ సర్పంచ్ రాజు నాయక్ గురువారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామ ప్రజల సహకారం, పాలక వర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి..

★ లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 07)ః గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలోని బుధవారం గుడ్డిరుక్క తండాలో గతకొన్ని నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నూతన సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తండాలో ఉన్న పాత బోర్ ను రీ ఫ్లెషింగ్ చేసి కొత్త మోటా రును ఏర్పాటు చేయించి ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఎంతో కాలంగా తాగునీటి కోసం ఎదురు చూస్తున్న గిరిజనులకు తమ సమస్యను పరిష్క రించడంతో మహిళలు,తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బోయిని.శారద, ఉప సర్పంచ్ లావుడ్య బుజ్జి, తండావాసులు దశరథ్ నాయక్, సంతోష్ నాయక్, రవి నాయక్, హన్మంతు నాయక్, వినోద్ నాయక్, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

★ ఎత్తు కాల్వ తండా సర్పంచ్ సీతారాం నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 07)ః గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎత్తు కాల్వ తండా సర్పంచ్ సీతారాం నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎత్తు కాల్వ తండాలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, వార్డు సభ్యులు నేనవత్ రాంజీ, ప్రకాష్, నీలమ్మ, సుజాత, జ్యోతి, అంజు, గ్రామస్తులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

★ ప్రముఖ బహుళ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన 55 మంది విద్యార్థులు






మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (గిర్మాపూర్) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి కళాశాలకు మంచి పేరు తెచ్చారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉద్యోగ నియామక కార్యక్రమంలో ప్రముఖ బహుళజాతి సంస్థలు జాన్సన్ లిఫ్ట్స్, ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ పాల్గొని విద్యార్థులకు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ దశలు నిర్వహించాయి. ఈ నియామక కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 55 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల వర్గాలు వెల్లడించాయి. సంస్థల నిబంధనల ప్రకారం జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. అరుంధతి మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన శిక్షణ ఫలితంగానే విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులతో పాటు ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ అధికారి ప్రీతి, అధ్యాపకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
6
గురువారం
8 జనవరి 2026

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 7) : చేవెళ్ల మండలం ఆలూర్ గేట్ సమీపంలో ప్రమాదంలో ఆర్టీసీ బస్సు టయోట ఫార్చునర్ కారును వెనుక నుండి బలంగా ఢీకొనడంతో ముందు వెళ్తున్న టిప్పర్ లారీని ఫార్చునర్ కారు ఢీకొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి కారనం అతివేగమే అని తెలుస్తుంది. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు. నిరంతరం బస్సు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. నిన్న పరిగి డిపోకు చెందిన బస్సు రంగాపూర్ సమీపంలో అతివేగంతో వచ్చి ఆటోను ఢీకొన్నది.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్
- హాజరైన వివిధ గ్రామాల రైతులు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 07) : యూరియా బుకింగ్ యాప్‌పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా సరఫరాలో పారదర్శకత, సౌలభ్యం కోసం యాప్ ఉపయోగపడుతుందన్నారు. రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, లేదా ఆధార్ నంబర్ ఉపయోగించి యూరియాను బుక్ చేసుకోవడంతో పాటు స్టాక్ వివరాలను తెలుసుకోచ్చన్నారు. ప్రతి రైతు ప్రస్తుతం జిల్లాలోని అన్ని షాప్‌లలో బుక్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. యూరియా బుకింగ్‌లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు సాయిసిరి, సాయివాణి, లింగస్వామి, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గోవర్ధన్, స్నిగ్ధ, రమ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు

- బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్
- బండలేమూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 07) : కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని బండలేమూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచ్ బూడిద రమేష్‌లను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని చెప్పుకునే నాయకులు.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఓటుతో సమాధానం చెప్పారన్నారు. రాబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు లింగం యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకులు ఆకారం కృష్ణ, సుదర్శన్, మోతీలాల్, నూతనగంటి శేఖర్, ఆరుట్ల గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము, నాయకులు మానుపాటి కుమార్, మొర్రి ఐలయ్య, కాటి కృష్ణ, కిషన్ నాయక్, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 07):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్, మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన సభావాత్ మంగ ఆమె భర్త సభావాత్ నరసింహ (49) వృత్తి రిత్య కూలీ పని చేస్తుంటాడు. అతను మందుకు బానిసై కూలి పనికి వెళ్లి 10,15 రోజులపాటు అక్కడే ఉండి, ఆ డబ్బును తాగడానికి ఉపయోగిస్తాడు. రెండు నెలల క్రితం ఆమె భర్త పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో మంగ తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంగళవారం పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రంగారెడ్డి జిల్లాను అస్థిత్వం కోల్పోయేలా చేయడం సరి కాదు : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 07 ) :మున్సిపాలిటీలను జిహెచ్ఎంసీలో విలీనం చేసి రంగారెడ్డి జిల్లాను పూర్తిగా అస్తిత్వం కోల్పోయేలా చేయడం సరికాదని కేంద్ర మాజీ మంత్రి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని కొహెడ గ్రామంలో అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ పరిధిలోని రైతుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగకముందే జిహెచ్ఎంసీలో విలీనం చేయడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి అతి సమీపంలో ఉన్న ఎల్బీనగర్ జోన్ లో విలీనం చేయకుండా 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో కలపడం సరికాదని, సుమారు లక్ష ఓటర్లు ఉన్న తుర్కయంజాల్ ను కేవలం రెండు డివిజన్లుగా చేయడం ప్రజలను అసతృప్తికి గురిచేస్తుందన్నారు.తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు.ఔటర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులకు భూమి స్థానంలో భూమి ఇవ్వాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి చెప్పడం జరిగిందన్నారు.భూములు కోల్పోయిన రైతులకు 500 నుండి 1000 గజాల స్థలాన్ని ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. 2013లో జరిగిన మాస్టర్ ప్లాన్ ను అశాస్త్రీయమైన పద్ధతిలో చేశారని, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కన్జర్వేషన్ జోన్లను ఎత్తివేసి రెసిడెన్షియల్ జోన్లుగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు.అనంతరం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తుర్కయంజాల్ ను ఎల్బీనగర్ జోన్ లో కలపాలని, కోహెడ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పేద రైతుల భూములను కన్జర్వేషన్ జోన్, గ్రీన్ జోన్ చేసి ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తున్నాయన్నారు.కోహెడ రెవెన్యూ పరిధిలో 2500 ఎక్ సాల్ పట్టా, అసైన్డ్, ప్రభుత్వ భూమి ఉన్నాయని, అందరికీ కోహెడ ప్రభుత్వ భూములపై కన్ను పడిందన్నారు.కోహెడలో ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్, ఫిష్ మార్కెట్, పండ్ల మార్కెట్ లను ఏర్పాటు చేయాలని చూస్తున్నారే కానీ సాఫ్ట్వేర్ కంపెనీలను ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి పేరుతో యాచారం మండల పరిధిలో 20 వేల ఎకరాల భూములను ఫార్మాసిటీ, ఫీచర్ సిటీ అంటూ రైతుల భూములు లాక్కొని ప్రైవేట్ వ్యక్తులకు అంటగడుతున్నారన్నారు.నాటి బీఆర్ఎస్ తో పాటు నేడు అధికారంలో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలు రంగారెడ్డి జిల్లాను ముక్కలుగా చేసి ఉనికి కోల్పోయేలా ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నాయన్నారు.కోహెడ గ్రామ భూ బాధితులకు న్యాయం చేసే విధంగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ నాయకత్వంలో అన్ని పార్టీల నాయకులు జేఏసీగా ఏర్పడి నడుము బిగించి ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్,ఎస్.మల్లారెడ్డి,కొత్త రాం రెడ్డి, సామల బాల్ రెడ్డి, ఎలిమినేటి నర్సింహా రెడ్డి, కళ్లెం బాల్ రెడ్డి, అర్జున్ గౌడ్, సానేం అంజయ్య గౌడ్, కందాల బిందు రంగారెడ్డి, బుడ్డబాబు, కరాడి అనీల్ కుమార్, కందాల బల్ దేవ్ రెడ్డి, కొండ్రు పురుషోత్తం, కొత్త చంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు

- గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తా
- కొమరబండ గ్రామ సర్పంచ్ కుక్కల పద్మమ్మ గోపాల్



షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 07) దైవాశిస్సులతో గ్రామం చల్లగా ఉండాలని, అభివృద్ధిలో ముందుకు సాగాలని కొమరబండ గ్రామ సర్పంచ్ కుక్కల పద్మమ్మ గోపాల్,గ్రామస్తులతో కలిసి మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మమ్మ గోపాల్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా ఆలోచించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. దైవాశిస్సులతో గ్రామంలో మంచి జరగాలని మైసమ్మల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో సక్రమంగా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుచేసి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సూచనలు పాటిస్తూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారామన్ శేఖర్,వార్డు సభ్యులు లావణ్య, ఆంజనేయులు,బాలమణి నారహరి, శివలీల,గ్రామస్తులు రమేష్,నర్సింలు, లింగం,రాములు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ సర్కిల్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్

**అన్ని డివిజన్లలో సమగ్ర పారిశుధ్య చర్యలకు ఆదేశాలు**




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07):బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలో శానిటేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ, చెత్త తొలగింపు, మురుగు నీటి పారుదల పనులను వేగవంతంగా చేపట్టాలని డిసి ఆదేశించారు. ప్రధానంగా గ్రీన్ వేస్ట్ తొలగించి ప్రక్రియా భాగంగా బడంగ్పేట్ సర్కిల్ 16 లో పలు డివిజన్లో 57, 58, 59, 60, 61, 62 పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. డ్రైనేజీలు పొంగిపొర్లకుండా శుభ్రపరచడం, చెత్త పేరుకుపోకుండా రోజువారీగా తొలగించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

అలాగే పి ఏం ఆర్ గార్డెన్ దగ్గర గ్రీన్వేస్ట్ శుభ్రత, తొలగింపు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు అందాయి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు సమయానికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు.ఈ పనుల అమలును పర్యవేక్షించేందుకు శానిటేషన్ ఏఈలు, ఏఈ (ఎస్ డబ్ల్యూఎం), డివిజన్ స్థాయి అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం లక్ష్యంగా బడంగ్ పేట్ సర్కిల్‌లో శానిటేషన్‌పై ఈ ప్రత్యేక చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుందాం : డాక్టర్ మెతుకు ఆనంద్





కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 07)ః త్వరలో ప్రారంభం కానున్న జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమన్వయ లోపం లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని తెలిపారు. గత సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కోట్ పల్లి మండలం నాగుసన్ పల్లి గ్రామ అభ్యర్థి దేవమ్మ , మోత్కుపల్లి గ్రామ అభ్యర్థి మల్లమ్మ , బార్వాద్ గ్రామ అభ్యర్థి జ్యోతి, ఎన్నారం గ్రామ అభ్యర్థి మొగులయ్య ని వికారాబాద్ జిల్లా బీఆరెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కలిసి అధైర్యపడొద్దని, రాబోయేది మన ప్రభుత్వమే కనుక ప్రజల పక్షాన పోరాడేందుకు ఈ అనుభవం ఒక మెట్టుగా మలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండలం బిఆరెస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, పిఎసిఎస్ చెర్మన్ రాంచేంద్రారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఏఎంసి మాజీ వైస్ చెర్మన్ దశరత్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, సర్పంచులు ఎంకెపల్లి సర్పంచ్ రవి, కరీంపూర్ సర్పంచ్ షబానా బీ సదత్ పటేల్, నాయకులు అరుణ్, సంతు కుమార్, మాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణులకు అండగా అమ్మ ఒడి

## గర్భిణులు, బాలింతలకు ఉచిత రవాణా



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 07): గర్భిణులు సకాలంలో మెరుగైన వైద్యసేవలతోపాటు తగు జాగ్రత్తలు పాటిస్తేనే కాన్పు ప్రశాంతంగా జరుగుతుంది. అయితే గ్రామీణ ప్రాంతాల గర్భిణులు, బాలింతలు ఆస్పత్రులకు వచ్చేందుకు రవాణాపరమైన ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ఇది గమనించిన ప్రభుత్వం.. గర్భిణులను ప్రభుత్వ ఆస్పత్రులకు చేరవేర్చడం, బాలింతలను ఇంటికి తీసుకెళ్లేందుకు 102-అమ్మ ఒడి అంబులెన్సు ఉపయుక్తంగా మారాయి. ప్రైవేట్ వాహనాల ద్వారా వ్యయప్రయాసాలు పడకుండా అంబులెన్స్ ద్వారా సురక్షిత ప్రయాణాలు సాగిస్తున్నారు. కుల్కచర్ల మండలంలో అమ్మ ఒడి వాహనాలు గర్భిణులు, బాలింతలకు ఉచిత రవాణా సేవలు అందిస్తున్నాయి. నెలనెలా.. గర్భందాల్చిన నాటి నుంచి ప్రసవించే వరకు, ప్రసవించిన తర్వాత బాలింతలను ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి వైద్య పరీక్షలు పూర్తయ్యాక 102 అంబులెన్స్ ద్వారా సిబ్బంది చేరవేస్తున్నారు.

## గర్భిణులు సకాలంలో మెరుగైన వైద్యసేవలు

నెలనెలా ఆస్పత్రికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలకు అన్ని వేళల్లో 102 అంబులెన్సు అందుబాటులో ఉంటున్నాయి.

జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది 102 అమ్మ ఒడి..

అంబులెన్సు గర్భిణులు, బాలింతలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు, తండాలు, అధికంగా ఉండడంతో మరికొన్ని అంబులెన్సును సమకూర్చడం ద్వారా ఇబ్బందులు తొలుగుతాయని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, పల్లెలకు అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

### ఉచితంగా రవాణా సౌకర్యం

**: ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్**



గర్భిణులు, బాలింతలు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు, ప్రసవం కోసం వెళ్లేందుకు అమ్మ ఒడి అంబులెన్స్ ద్వారా రవాణా సౌకర్యం ఉంది. సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం, మెరుగైన వైద్యం అందుతుంది. ప్రతీ నెల ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి సురక్షితంగా 102 సిబ్బంది చేరవేస్తారు.

# రాంపల్లి దళిత బహుజన బిడ్డల భూములపై సర్కారు న్యాయం చేయాలి : ఏనుగు సుదర్శన్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పేద, దళిత?బహుజన వర్గాల భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్నేసి, వాటిని కబ్జా చేయాలనే నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నాగారం డివిజన్ రాంపల్లి గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 388లో సుమారు 150 కుటుంబాలు గత 70 సంవత్సరాలుగా పంటలు సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్న భూములను స్వాధీనం చేసుకుని, అక్కడ సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న దళిత, బీసీ వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడి వారికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు.బాధితులతో కలిసి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్తో ఫోన్‌లో మాట్లాడించి, సమస్యపై ఆయన దృష్టికి తీసుకెళ్లి బాధితులకు భరోసా కల్పించారు. అలాగే స్థానిక ఎమ్మార్వోను ఉద్దేశించి, భూముల స్వాధీనం చర్యలను వెంటనే నిలిపివేసి పై అధికారులకు వాస్తవ నివేదిక పంపి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... అనేక దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఆరుతడి పంటలు సాగు చేస్తూ అదే ఆధారంగా జీవనోపాధి పొందుతున్నారని, ఈ విషయం అక్షర సత్యమన్నారు. జనావాసాలకు దూరంగా ప్రభుత్వ భూములు లభ్యమయ్యే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను, చుట్టూ ఇళ్లు ఉన్న నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడం పూర్తిగా అవివేకపూరిత చర్య అని విమర్శించారు.ప్రభుత్వ రికార్డుల్లో నమోదై, పన్నులు చెల్లిస్తున్న భూములకు కూడా ఇటీవల కొత్త చట్టాల పేరుతో రికార్డులు నమోదు చేయకుండా, పాస్ బుక్కులు ఇవ్వకుండా భూములను కాజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితుల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, దశాబ్దాలుగా భూములపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## కాళిక మాత బోనాలను జంట గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలి

**★ మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్**



చౌడాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 07)ః చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపల్ జంట గ్రామాల మధ్యన ఉన్న కాళికామాత బోనాలను శుక్రవారం రోజు నిర్వహించడానికి రెండు జంట గ్రామాలైన ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది. ఆలయశుద్ధి కార్యక్రమాన్ని బుధవారం రోజు జంట గ్రామాల ప్రజలు గుడి దగ్గర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం రోజు జరిగే కాళిక మాత బోనాల ఉత్సవాలను జంట గ్రామాల ప్రజలు ఘనంగా విజయవంతం చేయాలని అన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందులు వేయించాలి : పశు వైద్య అధికారి గీత



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 07)ః పశువులకు రోగాల భారిన పడకుండా రక్షించుకోవాలని ప్రభుత్వం ఇస్తున్న ఉచిత నట్టల నివారణ మందులు వేయించాలని పశువైద్య అధికారి డాక్టర్ గీత తెలిపారు బుధవారం గోవిందపూర్ గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధి మరియు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగిందని గర్భకోశం వ్యాధిగల పశువులకు మందులు ఇచ్చి చిన్న లేక దూడలకు బట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణవేణి గోవింద్ ఉపసర్పంచ్ బైండ్ల బి చ్చయ్య గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ ఇన్‌చార్జీ ఎంపీడీఓగా వెంకటకృష్ణ





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 07): పెద్దేముల్ మండల పరిషత్ ఇన్‌చార్జీ ఎంపీడీఓగా వెంకటకృష్ణ బాద్యతలు చేపట్టారు. బుధ వారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో పెద్దేముల్ ఎంపీడీఓగా పనిచేసిన జర్నప్ప పదవి విరమణ పోందడంతో అక్కడనే పనిచేసిన ఈఓఆర్‌డి రతన్‌సింగ్‌కు ఇన్‌చార్జ్జి ఎంపీడీఓ బాద్యతలు అప్పగించారు. గత పది నెలల నుండి ఈఓఆర్‌డిగా పనిచేస్తూ, ఇన్‌చార్జీ ఎంపీడీఓగా రతన్‌సింగ్ పనిచేశారు. ప్రస్తుతం పెద్దేముల్ మండలానికి కొత్తగ సూపర్‌డెంట్ వెంకటకృష్ణ రావడంతో ఆయనకు ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా ప్రభుత్వం బాద్యతలు అప్పగించారు.

## పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మున్సిపల్ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫోటో ఓటరు జాబితాల సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో




మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



## ఆమనగల్లు అభివృద్ధిలో భాగస్వాములు కండి అందరి సహకారంతో సమగ్ర అభివృద్ధి సాధ్యం

**అభివృద్ధి చేద్దామంటే నిధులు అడిగే వారు కరువు 4.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు డంపింగ్ యార్డ్‌ను తరలిస్తాం**







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 07) అందరి సహకారంతో ఆమనగల్లు అభివృద్ధి సాధ్యమని అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధులు 4.10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మున్సిపల్ కార్యాలయ భవనం , భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నవచైతన్య కాలనీలోనిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018లో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న ఆమనగల్లు ను మునిసిపాలిటీ ని మార్చేందుకు తానే కృషి చేశానని చెప్పారు. ఆమనగల్లు అభివృద్ధికి నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నా అడిగే నాయకుడు లేడని చెప్పారు. తాను ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి 5.90 కోట్లు మంజూరు చేస్తే పనులు ప్రారంభించక నిధులు వృధా అయ్యాయని తెలిపారు. కళాశాల భవన సమస్యను రెండు నెలల్లో పరిష్కరించి వచ్చే విద్యా సంవత్సరంలో భవనాన్ని పూర్తిచేసి తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆమనగల్లు కు 360 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశామని వాటి నిర్మాణం పూర్తయిన వెంటనే మరో 360 ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని అభివృద్ధికి ఎన్నో నిధులు ఖర్చు చేయడానికి అయినా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆమనగల్లులో రెండేళ్ల లోగా ఆర్డీవో, ఎస్ టి ఓ, సబ్ రిజిస్టర్, డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆమనగల్లు కు మంజూరైన ఏసీపి, పాలిటెక్నిక్ కళాశాల, స్కిల్ డెవలప్మెంట్ భవనాల నిర్మాణానికి వెంటనే స్థలం పరిశీలన చేసి పనులు ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ను త్వరలో తరలిస్తామని పేర్కొన్నారు. ఆమనగల్లు మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధికి త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. మునిసిపాలిటీ కి నిధులు మంజూరైన అభివృద్ధి పనులు సకాలంలో ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందించాలని ఆదేశించారు.కార్యక్రమంలో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, నాయకులు గుర్రం కేశవులు, మానయ్య, మల్లయ్య, జగన్, ప్రభాకర్ రెడ్డి, మహేష్, శ్రీశైలం, విజయ్,మైసయ్య ,అంజన్ రెడ్డి, పరమేష్ ,బుచ్చిరెడ్డి, విజయ్ రాథోడ్, అంబర్ సింగ్, సురేష్ నాయక్, ప్రసాద్, పర్వతాలు, నాసర్, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి, జలాల్, శ్రీను నాయక్, షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ మహమ్మద్ ఫయీం ఖాద్రి, సిఐ జానకిరామ్ రెడ్డి , ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, డి ఈ యాదయ్య, ఎస్సైలు వెంకటేష్, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణం

**గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు ఆధ్వర్యంలో ముందుకు వచ్చిన దాతలు**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 07) మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు ఆధ్వర్యంలో రుద్రారం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి దాతృత్వ హృదయంతో బీరప్ప గుడిలో బీరప్ప విగ్రహం, ధ్వజస్తంభం, ఇతర విగ్రహాలను తన సొంత నిధులతో ఇప్పించుటకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కులమత బేధాలు లేకుండా ఎవరి విశ్వాసాన్ని వారు పెంపొందించుకోవాలని యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని, గ్రామాభివృద్ధిలో తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు.గుడి నిర్మాణం కోసం తన వంతు సహాయంగా మూడు లక్షల అరవై వేల రూపాయలు విరాళంగా అందించారు. గుడి నిర్మాణం కోసం సహాయం చేస్తున్న గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డిని గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు, కావల శ్రీను, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, వీరంపల్లి యాదయ్య,పామెన భార్గవ్ రామ్, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ బండ స్వర్ణలత, సతీష్ కుమార్, బండ నరసింహులు, కావలి రమేష్, మాణిక్యం, దయాకర్, అజయ్ కుమార్, భరత్, ప్రశాంత్, పోతుగల్ గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**▶▶ ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు ▶▶ విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి ▶▶ జిల్లాలో 1,35,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు ▶▶ పరీక్షల నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్పనిసరి ▶▶ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07)ః రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు సంబంధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు సమకూర్చి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, పరీక్షల నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీతో పాటు ఎథిక్స్, ఎన్విరాన్‌మెంటల్ ప్రాక్టికల్ పరీక్షల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్లలో, మూడు స్పెల్స్‌లో నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 64,780 మంది, ఒకేషనల్ కోర్సులో 1,368 మంది ? మొత్తం 66,148 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 67,792 మంది, ఒకేషనల్ కోర్సులో 1,258 మంది ? మొత్తం 69,050 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఈ విధంగా జిల్లాలో జనరల్ విభాగానికి చెందిన 1,32,572 మంది, ఒకేషనల్ కోర్సులో 2,626 మంది కలిపి మొత్తం 1,35,198 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 151 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను సూచించారు. అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్ష కేంద్రాల నుంచి జవాబు పత్రాలను పగడ్బందీగా తరలించేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని తెలిపారు.



గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కూడా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి యం. కిషన్, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి

▶▶ ప్రతికార్యకర్త నడుం బిగించి పనిచేయాలి : తోటకూర వజ్రేష్ యాదవ్

▶▶ మూడుచింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ఘన ప్రారంభం





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి?07):మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. గ్రామీణ?పట్టణ ప్రాంతాల్లో ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కార దిశగా కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.పార్టీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసేవకు కేంద్రాలుగా మారాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తేనే ఎన్నికల్లో విజయ దుందిభి మోగించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, భీమిడి జైపాల్ రెడ్డి, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఎ-బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రం బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్చకులను ప్రభుత్వం ఆదుకోవాలి

▶▶ తెలంగాణ దేవాదాయ శాఖలో జీవో నెంబర్ 121 వెంటనే రద్దు చేయాలి

▶▶ ఒకే చట్టం ఒకే న్యాయం ఒకే వేతనం అనే విధానాన్ని అమలు చేయాలి

▶▶ తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఉపేందర్ శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య డిమాండ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 07)ః తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టంలో సవరణలు చేసి అర్చకుల పాలిట గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెంబర్ 121 ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అర్చక సమైక్య నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మేడిపల్లిలో తెలంగాణ అర్చక సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక సమైక్య, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఉపేందర్ శర్మ మాట్లాడుతూ... కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు సమాన వేతనాన్ని అందించాలనే లక్ష్యంతో జీవో నెంబర్ 575 ను తెచ్చారని తెలిపారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 5625 మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. కానీ కొంతమంది అధికారుల కుట్ర కారణంగా ఈ జీవోలో కొర్రీలు పెట్టి అమలు కాకుండా చేశారని, ఫలితంగా రెండు వేలకు పైగా అర్చకులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చట్టానికి మరో సవరణ చేసి దేవాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న అర్చకులకు ఉద్యోగులకు ఒకే చట్టం ఒకే న్యాయం ఒకే వేతనం అనే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అర్చకులు ఇతర సిబ్బంది కష్టంతో ఆలయాలు దిన దిన అభివృద్ధి చెందుతున్నాయని, ప్రభుత్వానికి సైతం గణనీయంగా ఆదాయం సమకూరుతుందని, కానీ తమకు మాత్రం కేవలం రూ.5000 లోపు మాత్రమే వేతనం అందిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దేవాదాయ శాఖ చట్టాన్ని సవరించి సమాన వేతన పద్ధతిని అమలు చేయాలని. అర్చకులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, పదవి విరమణ పొందిన అర్చకులకు పెన్షన్ ఇవ్వాలని, గ్రాడ్యుటీ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను పలుమార్లు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించామని, వారు చొరవ తీసుకొని ముఖ్యమంత్రితో చర్చించి తమకు న్యాయం చేయాలని అర్చకులు కోరారు.

# కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తటాకం వెంకటేశ్ శర్మ

★ వెంకటేష్ శర్మ ప్రమాణస్వీకార ఉత్సవంలో ప్రముఖుల హాజరు





కీసర, మేజర్ న్యూస్ (జనవరి 07)ః కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా తటాకం వెంకటేష్ శర్మ బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ మహా మండపంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈవో కట్ట సుధాకర్ రెడ్డి వెంకటేష్ శర్మ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెంకటేష్ శర్మకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ శర్మ మాట్లాడుతూ..... కీసరగుట్ట ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, అవినీతికి తావు లేకుండా చూస్తానని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. అనంతరం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వారు తయారుచేసిన నూతన క్యాలెండర్ ను పలువురు ప్రముఖులచే వెంకటేష్ శర్మ ఆవిష్కరించారు.

## సర్వీస్ రోడ్డులో గుంతలను పూడ్చిన ఏనుగు మచ్చేందర్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 07)ః సమాజం పట్ల యువత బాధ్యతగా వ్యవహరించాలని భాజపా నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఘట్‌కేసర్ సర్కిల్ అవుశాపూర్ లో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారగ రాకపోకలు సాగించే ప్రయాణికులు అవస్థలు పడుతుండడంతో ఏనుగు మచ్చేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సిబ్బంది సహకారంతో మరమ్మతు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు కాసుల వెంకటేష్ గౌడ్, చిలక మారి మహేష్ పాల్గొన్నారు.

# బ్రెయిలి లిపి దృష్టిలోపితులకు వెలుగుదారి

▶▶ సమాన అవకాశాలే లూయిస్ బ్రెయిల్ ఆశయం

▶▶ కలెక్టరేట్‌లో ఘనంగా లూయిస్ బ్రెయిల్ 127వ జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 07)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో బుధవారం లూయిస్ బ్రెయిల్ 127వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దృష్టిలోపితులకు విద్య, సమాచార ప్రాప్తిలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన బ్రెయిల్ లిపి ఆవిష్కరణతో లూయిస్ బ్రెయిల్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బ్రెయిల్ లిపి దృష్టిలోపితుల జీవితాల్లో ఆత్మవిశ్వాసం, స్వావలంబనకు మార్గం వేసిందని వక్తలు పేర్కొన్నారు.దృష్టిలోపితుల విద్యాభివృద్ధి, స్వావలంబన, సమాన అవకాశాల కల్పనకు సమాజం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివ రావు, జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి , షెడ్యూల్డ్ కాస్ట్ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి శారద, దివ్యాంగుల సంక్షేమ సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, దృష్టిలోపితులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

▶▶ అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్

▶▶ యాడారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 07)ః అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ అన్నారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీ యాడారం గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ అలియాబాద్ మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు జరుపుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి,మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ యంజాల సుజాత, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి

★ కుస్మసముద్రం సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 07)ః గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కుస్మసముద్రంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవామృతం, ఉప సర్పంచ్ గుడిసె పద్మ, వార్డ్ సభ్యులు దొంగల మల్లమ్మ, దాసరి ప్రవీణ్, గజ్జి కవిత, గజ్జి సురేష్, దొంగల లక్ష్మమ్మ,మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని మాతను దర్శించుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07): మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సమేతంగా తుల్జాపూర్‌లోని ప్రసిద్ధ తుల్జా భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శాంతి, సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సంప్రదాయ పద్ధతుల ప్రకారం పూజలు చేసి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. ఈ పుణ్యకార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, యువకిశోరం పట్లోళ్ల కౌశిక్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దర్శనం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమం రాజకీయాలతో పాటు ఆధ్యాత్మికతకు కూడ ప్రాధాన్యతనిచ్చిన సందర్భంగా భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



## బాలాపూర్ జెడ్.పి.హెచ్.ఎస్ టాయిలెట్ల నిర్మాణంపై విచారణ చేపట్టాలి

**నాసిరకం పనులపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు వినతి**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07): బాలాపూర్ గ్రామంలోని జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఇటీవల చేపట్టిన టాయిలెట్ల నిర్మాణ పనుల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని, వాటిపై పారదర్శక విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బడంగ్ పేట్ సర్కిల్ క్లస్టర్1 బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణ రెడ్డి జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లు వినియోగానికి పూర్తిగా అనర్హంగా ఉండటంతో పాటు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయని, మౌలిక వసతుల లేమితో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన వినతిపత్రంలో వివరించారు. ముఖ్యంగా భవిష్యత్ తరాలకు విద్య అందించాల్సిన పాఠశాలల్లో ఇలాంటి నాసిరకం పనులు జరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించి, బడంగ్ పేట్ సర్కిల్ డెప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు కి పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. నివేదిక అందిన వెంటనే తగిన నిర్ణయం తీసుకుని, అందులోని సారాంశాన్ని ప్రజలకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ కొంతం మురళీధర్ రెడ్డి, క్యారాగారి అరవింద్, జి. మల్లేష్, సి. అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ చర్యతోనైనా పాఠశాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించ బడి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారని తల్లిదండ్రులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## లక్ష్మి నగర్ ఎంక్లేవ్‌లో అనుమతి లేని నిర్మాణంపై పరిశీలన



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07): మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ లక్ష్మి నగర్ ఎంక్లేవ్ కాలనీలో చర్చి నిర్మాణం జరుగుతోందన్న సమాచారం అందిన వెంటనే స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థల పరిశీలన చేపట్టారు. పరిశీలనలో అది చర్చి నిర్మాణ నమూనాగా ఉన్నప్పటికీ, సంబంధిత అనుమతులు లేవని గుర్తించినట్లు వారు తెలిపారు. లక్ష్మి నగర్ ఎంక్లేవ్ కాలనీలో పూర్తిగా హిందువులు నివసిస్తున్నారని, ఇళ్ల మధ్యలో చర్చి నిర్మాణం చేపట్టడం సరైనది కాదని, అందరికీ ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని కాలనీ అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని శాంతియుతంగా, చట్టపరంగా పరిష్కరించేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 11.00 గంటలకు బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి, శంషాబాద్ జోనల్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించాలని అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ బీజేపీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ ఉత్సవ సమితి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బీజేపీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు, ఆర్ఎస్ఎస్ మీర్ పేట్ విభాగ్ జ్ఞానేశ్వర్, విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడుబీజేపీ ప్రధాన కార్యదర్శి ద్యాసాన్ని తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి బొజ్జ పరమేష్, బజరంగ్ దళ్ రాఘవేందర్, బీజేవైఎం జిల్లా నాయకులు మన్నెం రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. స్థానికులు చట్టబద్ధత, సామరస్యం, శాంతియుత పరిష్కారమే లక్ష్యంగా ఈ అంశాన్ని అధికారుల ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

## టీపీసీసీ ఆదేశాల మేరకు బడంగ్ పేట్‌బాలాపూర్ డివిజన్లపై చర్చ

**మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కమిటీల ప్రత్యేక సమావేశం**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 07):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ పరిధి బడంగ్ పేట్ సర్కిల్ బాలాపూర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ కమిటీలపై టీపీసీసీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ... పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలంటే కమిటీలు సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. బడంగ్ పేట్, బాలాపూర్ డివిజన్లలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధంగా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అలాగే రాబోయే రోజుల్లో పార్టీ నిర్వహించనున్న కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పాల్గొని ప్రజా సమస్యలపై ఉద్యమాత్మకంగా స్పందించాలన్నారు. టీపీసీసీ సూచనల ప్రకారం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధి దిశగా ఈ సమావేశం కీలక మైలురాయిగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదక్షతగాత్రుడి వైద్యానికి రూ.9వేల ఆర్థిక సహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన నింగ్యారి రామకృష్ణ (చింటు) ఈనెల 6న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్ వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మక్తమాధారం 8వ వార్డుసభ్యులు, బిజెపి జిల్లా దళితమోర్చా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి, గ్రామస్థులు క్షతగాత్రుడు రామకృష్ణ ను బుధవారం పరామర్శించి ఆయన వైద్యానికి 9వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. క్షతగాత్రుడిని పరామర్శించినవారిలో గ్రామస్థులు నింగ్యారి కృష్ణయ్య,అక్యారీ శేఖర్, దుర్గని జంగయ్య తదితరులు ఉన్నట్లు నింగ్యారి యాదగిరి వివరించారు.



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు భాగస్వామ్యం కావాలి

**- మండల అభివృద్ధి అధికారి సరిత - నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 07) : గ్రామాల అభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు భాగస్వామి కావాలని ఎంపీడీవో సరిత తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన 35 గ్రామపంచాయతీల సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ రాజకీయ అనుభవాలను గ్రామాభివృద్ధి ప్రజా సేవలో పారదర్శకత సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూతన సర్పంచులను కోరారు. కార్యక్రమంలో ఎంపీవో గీత, సర్పంచులు మండల కృష్ణ, పూజా హరిబాబు, మాధురి దిలీప్ గౌడ్, ఊటు పద్మ, టేకుమల్ల బాలరాజ్, శ్రీను నాయక్, ఆలూరి నరేష్, కరుణశ్రీ కుమార్, సర్కొండ పాండు, మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి,సతీష్ రెడ్డి, సురేష్ నాయక్, నరేష్, బీరప్ప సువర్ణ అంజిరెడ్డి, అంజమ్మ,సబితా యుగంధర్ రెడ్డి, ఎంబడి రమేష్, లలిత కుమార్, కృష్ణ గౌడ్,మేఘనాథ్ రెడ్డి, గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి, భాగ్య లక్ష్మి శ్రీకాంత్,లలిత కుమార్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 7) : బైకు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన హరిజన రామచంద్రయ్య(35) తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందడంతో కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం పనికి వెళ్తున్న అని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. రాత్రి 8గంటల సమయంలో చేవెళ్ల నుంచి శంకర్‌పల్లి రోడ్డు మీదిగా గ్రామానికి బయలుదేరాడు. స్టేజీ దాటిన కొద్ది దూరంలో బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొదలలోకి దూసుకుపోయింది. అతడికి తీవ్రగాయాలై పైకి లేవలేని స్థితిలో అక్కడే ఉండిపోయాడు. ఉదయం ధర్మసాగర్ గ్రామానికి చెందిన వాహనదారుడు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలంకు వెళ్లిన పోలీసులు అతడిని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఉంది.

## ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న మేస్త్రి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 7) :ఆర్థిక పరిస్థితి బాగలేక మేస్త్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంగడిబజార్‌కు చెందిన బొడ్డు కోటేశ్వరరావు(45) మేస్త్రీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. 8నెలల క్రితం మేస్త్రి పనిచేస్తున్న సమయంలో కిందపడిపోయి కాలు విరగడంతో అప్పటి నుంచి ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు. పని లేకపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగులేక ఇబ్బందులుపడుతూ మానసికంగా కృంగిపోయాడు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి 10గంటల సమయంలో పడుకున్నాడు. బుధవారం ఉదయం భార్య కొమరమ్మ లేచి చూసే సరికి భర్త కనిపించలేదు. ఆచూకీ కోసం వెతికుతుండగా అంగడి బజార్ రేకుల షెడ్ కింద ఉరివేసుకుని మృతి చెందాడని స్థానికులు చెప్పడంతో లబోదిబోమంటూ సంఘటన స్థలంకు వెళ్లారు. పోలీసులకు సమాచారం అందడంతో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## దోమ మండల విద్యాధికారి వెంకట్ ఆకస్మిక తనిఖీ

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 07)ః ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష లో పరిజ్ఞానం అవసరం అని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు.బుధవారం నాడు మండల పరిధిలోని పెద్ద తాండ ప్రాథమిక పాఠశాల ను యంగ్ ఆరేటర్స్ క్లబ్ జిల్లా మేనేజర్ రవికుమార్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంగ్లీష్ అనేది గ్లోబల్ భాష అని ఇంగ్లీష్ వచ్చిన వారు ప్రపంచం లో ఎక్కడైనా నెగ్గుకు రాగలరు అని తెలిపారు.యంగ్ ఆరేటర్స్ క్లబ్ జిల్లా మేనేజర్ విద్యార్థులతో ఇంగ్లీష్ లో మాట్లాడుతూ సమాధానాలు రాబట్టారు.జస్ట్ ఎ మినిట్, షో అండ్ టెల్,పిక్చర్ టాక్,సంభాషణ మొదలగు అంశాలలో విద్యార్థులను పరీక్షించి వారి ప్రతిభను మెచ్చుకున్నారు.వారికి కొన్ని మెలుకువలు సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్,ఉపాధ్యాయులు కిరణ్ కుమార్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పల్లెల అభివృద్ధి దేశానికి ఆదర్శం

▶▶ గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం ▶▶ తాజా మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్డి ప్రతినిధులు, ఉత్తర్‌ప్రదేశ్ అధికారుల ప్రశంసలు ▶▶ వివరాలు వెల్లడించిన సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో హైద్రాబాద్ రాజేంద్రనగర్ వికాస్ ఆడిటోరియంలో బుధవారం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో ఏర్పాటుచేసిన కాన్ఫరెన్స్‌లో తాను పాల్గొన్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి కాన్ఫరెన్స్‌లో వివరించినట్లు చెప్పారు. తమ పదవీకాలంలో గ్రామపంచాయతీకి సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత, వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి తదితరాల ద్వారా వచ్చె ఆదాయ వనరుల వివరాలు, పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి కాన్‌ఫరెన్స్‌లో వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన 40 మంది అధికారులు, కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడ చాలా ముఖ్యమని తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి , ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని, తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన గ్రామాల అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రతినిధులకు వివరించినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు తమ పదవీ కాలంలో చేపట్టిన అభివృద్ధికి గాను రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పనితీరును ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర అధికారులు ప్రశంశించినట్లు, తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మాడల్ అని కితాబునిచ్చినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు.ఈ కాన్ఫరెన్స్‌లో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,రాజేందర్ ఉత్తర్ ప్రదేశ్ అధికారులు అభిషేక్ గుప్తా,సంజయ్ సింగ్,డింపుల్ కౌర్,అభినవ్ ఒఝ్హ తదితరులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# దోమ మండలాన్ని విద్యారంగంలో ముందుంచేలా కృషి చెయ్యాలి

★ మండల విద్యాధికారి వెంకట్, దోమ సర్పంచ్ మాలిస్ శివకుమార్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 07)ః దోమ మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ.విద్యారంగంలో దోమ మండలం ముందుండేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని దోమ మండల విద్యాధికారి వెంకట్,దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి అన్నారు.బుధవారం పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ దోమ మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగంలో సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి అని, ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు సంఖ్యను పెంచుటకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహసిల్దార్ నర్సింలు, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, ఊటుపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ మండల



అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి మేఘ్య, జంగయ్య, జిల్లా కార్యదర్శి ముత్యప్ప , మండల ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ రవికుమార్, జిల్లా మండల టిఎస్ యుటిఎఫ్ నాయకులు వెంకటయ్య, రాములు ,మల్లేష్ ,అనంతయ్య ,నరేందర్, శ్రీనివాస్, రాజు, శేఖరయ్య, జలాలుద్దీన్, రాములు, సావిత్రి , స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలకు ప్రధాన్యతనివ్వాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 07)ః జిల్లా పరిధిలో జరిగే ప్రసవాలు వీలైనంత ఎక్కువగా సాధారణ ప్రసవాలు జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి తెలిపారు. బుధవారం జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు పర్యవేక్షిక సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు నిర్వహించాలని, ముఖ్యంగా 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రసవాలు నిర్వహించాలని , సిజేరియన్ ప్రసవాలను ప్రోత్సహించరాదని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే జరిగే విధంగా చూడాలని , సిజేరియన్ ప్రసవాలకు గల కారణాలను సిజేరియన్ నిర్వహించిన ఆసుపత్రులలో ఆడిట్ నిర్వహించాలని మరియు పుట్టిన ప్రతి బిడ్డకు కచ్చితంగా వాక్సినేషన్ చేయాలని జిల్లాలో టీకా కరణ కార్యక్రమం 100% ఉండే విధంగా ప్రతి ఖఊఅ వైద్యాధికారి జాగ్రత్త వహించాలని, అందించిన అన్ని రకాల సేవలను ఊఓఎఖ పోర్టల్ మరియు ఓఅఊ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. వికారాబాద్ జి జి హెచ్ లో ఉన్న క్యాన్సర్ కేర్ సెంటర్ కు జిల్లా పరిధిలో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులు క్రమానుగతంగా సేవలు పొందే విధంగా జాగ్రత్తలు వహించాలని ప్రతి పీహెచ్సీ వైద్యాధికారి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అవుట్ పేషెంట్ సేవలను కొనసాగించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన రక్త నమూనాలను జిల్లా కేంద్రంలోని టీ హబ్ కు పంపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో తీవ్ర పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి చికిత్స అందించి ప్రతి నెల 15వ తేదీ లోపు వారి పోషకాహార లోపం మరియు ఎదుగుదలను పర్యవేక్షించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రవీణ్ , డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు పర్యవేక్షిక సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

★ ఏరియా డివిజనల్ మేనేజర్ మనోజ్ గోయల్




దోమ, మేజర్ న్యూస్ (జనవరి 07)ః ఉచిత ఉజ్వల గ్యాస్ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ సేల్స్ ఏరియా డివిజనల్ మేనేజర్ మనోజ్ గోయల్ అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని శ్రీ దత్త సాయి హెచ్పీ గ్యాస్ ఏజెన్సీని సందర్శించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత పథకంలో లబ్ధి పొందిన కొంతమంది వినియోగదారులకు సిలిండర్లు అందజేసారు. అదేవిధంగా ఈ కేవైసీ వివరాలను పరిశీలించి పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దోమ మండల పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇస్తున్నటువంటి ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ విజయ్ కుమార్, హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాలుగోన్నారు .

### కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ గ్యామా



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 07)ః దోమ ఎంపీడీఓ గ్యామా బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ ను సందర్శించడం జరిగింది.ఎల్ ఐ పి లో భాగంగా 6,7,8, తరగతి విద్యార్థులను పరీక్షించి వారి యొక్క సామర్థ్యాలను మెరుగుపరిచే విధంగా కృషి చెయ్యాలి తగు సూచనలు సలహాలు చేయనైనది. అదేవిధంగా పాఠశాలల్లో నిర్వహించవలసిన అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించి,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించడం జరిగింది అన్ని పరీక్ష ఫలితాలు ఆన్లైన్ చేయాలన్నారు అలాగే పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను మెనూ ప్రకారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి ఎంపీ ఈటలను కలసిన ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 07)ః ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, పీర్జాదుగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు జనరల్ సెక్రటరి సతీష్ రెడ్డి, కోశాధికారి మురళి, సలహాదారుడు ఎస్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డిలను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజెశారు.



ఘట్‌కేసర్ తహసిల్దార్ చంద్రశేఖర్ ను బీఎస్పీ జిల్లా నాయకుడు న్యాయవాది గ్యార గోవర్ధన్ బుధవారం కార్యాలయంలోని చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రఘు, మోహన్, రవీందర్, గణేష్, భాను గౌడ్ పాల్గొన్నారు. ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 07):

# హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు సుంకిరెడ్డి రూ. లక్షా 50వేలు అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07):మాడ్గుల గ్రామపంచాయతిలో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి లక్షా 50వేల రూపాయల విరాళాన్ని సమకూర్చినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈమేరకు హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు సంబంధించి సుంకిరెడ్డి సమకూర్చిన విరాళం చెక్కును మంగళవారం గ్రామ సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డిలకు అందజేసినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజితదేవయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కొరకు గ్రామపంచాయతిలో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరినవెంటనే లక్షా 50వేల రూపాయల విరాళాన్ని అందించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్‌కు ప్రజలు, పాలకవర్గసభ్యులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్‌లు సూధిని సునితకొండల్‌రెడ్డి, కాట్ల యాదయ్యగౌడ్, పంచాయతి పాలకవర్గసభ్యులు అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూధిని కోదండ వెంకట్‌రెడ్డి, , పర్వతాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల వెంకటేష్‌కు ఆర్కపల్లి బిఆర్ఎస్ నాయకుల సత్కారం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బుధవారం తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను సత్కరించినట్లు బిఆర్ఎస్ సీనియర్ నేత దండు కరుణాకర్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 14న ఉప్పల వెంకటేష్ జన్మదినంను పురస్కరించుకొని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని కరుణాకర్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు ఏర్పుల శివలింగం, నాయకులు యాచారం శంకర్‌గౌడ్, బుర్రి శ్రీనివాస్, సీత నరేష్, జంపుల మల్లేష్, తోలు బికయ్య, ఏర్పుల నాగరాజ్, ఏర్పుల నగేష్, ఏ. నగేష్ తదితరులు పాల్గొన్నట్లు దండు కరుణాకర్ వివరించారు.



### ఒక్క సీసీ కెమెరాల వంద పోలీసులతో సమానం : ఎస్సై యాదగిరి



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 7): ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎస్సై యాదగిరి అన్నారు. దుద్యాల్ మండలంలోని కుదురుమళ్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ లాలప్పతో కలిసి నాయకులు మాధవరావుతో కలిసి సివిల కాంట్రాక్టర్ మాధవరావు ఎస్సై యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆయనను ఎస్సై అభినందించారు. ఇంకా ఎవరైనా ధాతలు సీసీ కెమెరాలు ఇప్పించేందుకు ముందుకు రావాలని ఎస్సై కోరారు.

50 బీపేట్ 7: ఎస్సై యాదగిరితో సర్పంచ్, నాయకులు

# సర్పంచ్‌కు సన్మానం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 7): దుద్యాల్ మండలం కుదురుమళ్ల గ్రామ సర్పంచ్ లాలప్పను గ్రామానికి చెందిన సదాశివలింగం సన్మానించారు. బుధవారం తాండూర్‌లో లాలప్ప నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. అదే విధంగా మాజీ సర్పంచ్ రఘుపతి, వార్డు సభ్యుడు రమేశ్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మాధవరావు, భీములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర చైతన్యసమితి 7వ వార్షికోత్సవం..!

ముషేరాబాద్ మేజర్ న్యూస్:గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది.ప్రారంభోపన్యాసం చేసిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర విచ్చేసిన బంధువులకు శుభాకాంక్షలు తెలిపి అతిథులను,మండల, జిల్లా, రాష్ట్ర గంగపుత్ర నాయకులను ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గంగపుత్రులు రాజకీయ చైతన్యంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసినందుకు అభినందనలు తెలియజేశారు.ఓడిన వారికి అనుభవంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని,గెలిచిన వారు దొరికినటువంటి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే రాజకీయంగా ఎదగడం ద్వారా కులానికి, ప్రభుత్వానికి వారధులుగా ఉండాలని కుల నాయకులకు సూచించారు.బీసీ లలో రిజర్వేషన్ విభజన జరగపోవడం వలన బీసీలలోని పెద్ద కులాల చేతులలోనే ఎక్కువ మంది గంగపుత్రులు ఓడిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.కావున రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ, మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ ల ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసి గంగపుత్రుల దామాషా ప్రకారం



సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ , కార్పోరేషన్ కు వెంటనే చైర్మన్ ను ప్రకటించి, వెయ్యికోట్ల నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణంకు వెంటనే పదికోట్ల రూపాయలు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఇటువంటి కార్యక్రమం గంగపుత్ర జాతి లో ఇప్పటివరకు జరగలేదని, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సన్మాన సభను నిర్వహించిన గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

### వనమైసమ్మ దేవాలయ అభివృద్ధికి బికెఆర్ దంపతుల తోడ్పాటు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల , చింతపల్లి మండలాల సరిహద్దున పోలెపల్లి గేట్ రామ్‌నగర్ వద్ద నిర్మితమైన వనమైసమ్మ ఆలయాన్ని బుధవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బికెఆర్ దంపతులు మాట్లాడుతూ వనమైసమ్మ దేవాలయ అభివృద్ధికి తమవంతుగా గ్రానైట్ రాయితో ఆలయ ప్రహరీగోడ నిర్మింపజేస్తామని బుధవారం 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయనిర్మాణానికి తోడ్పాటునిచ్చిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి సర్పంచ్ దంపతులను ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళలను ఆకట్టుకుంటున్న ఇందిరమ్మ చీరలు

★ఆర్కపల్లిలో మహిళాగ్రూపుల సభ్యురాండ్లకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పధకం ద్వారా స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లకు పంపిణీ చేస్తున్న చీరలు మహిళలనందరిని ఆకట్టుకుంటున్నాయని మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అన్నారు. ఒకరికి ఒకలాగా, మరొకరికి వేరేలా ఉండకుండ ప్రతి సభ్యురాలికి ఒకే రంగు, ఒకే డిజైన్‌తో నాణ్యతతో కూడిన ఇందిరమ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పధకం ద్వారా సరఫరా చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆర్కపల్లి ఉపసర్పంచ్ తోలు రవీందర్‌తో కలిసి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపుల సభ్యురాండ్లు, స్థానికులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిది



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 7): పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని మెట్లకుంట సర్పంచ్ ఉమాదేవి నర్సిములునాయుడు అన్నారు. బుధవారం గ్రామంలో వాగుల శ్రీనుకు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రత్నం, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జయక్రిష్ణ, మైనారిటీ నాయకులు హాజీబాబా, బాబుమీయ, షావుకారి చిన్న సత్తయ్య, శ్యామయ్య యాదవ్, మల్లేశం, వెంకటయ్య, సిహెచ్ కిష్టయ్య, వాగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.